

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 201 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం, 21, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ప్రశ్నిస్తే పగపడుతున్నారు!




- అవినీతి సంపాదకులు అల్లర్లు రేపుతున్నారు
- ప్రభుత్వాలను ప్రశ్నించడం నేరమా
- రాజ్యాంగ హక్కులను గౌరవించలేని రాజకీయాలు
- ఉద్యోగాలు అడిగితే నేరస్తులా
- సామాన్యుల పాలిట నిలబడితే పగస్తులా
- ఆర్ఎస్ఎస్ సంస్థను ప్రశ్నిస్తే నేరం ఎలా అవుతుంది
- ప్రశ్నిస్తున్న వ్యక్తులను కక్ష కడుతున్న పాలకులు
- నిరంతర అణిచివేత దేనికి నిదర్శనం
- ఎంత సంపాదించిన తనివి తీరని ప్రజాపాలకులు
- ఎక్కడ చూసిన సామాన్యులపైన్నే విష ప్రయోగాలు
- ప్రభుత్వాలు ఏం చేసినా చెల్లుబాటేనా !
- డాక్టర్ బరిగెల శివ







హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రశ్నించడం యువత లక్ష్యమని ప్రశ్నిస్తున్న యువతను నేరస్తులుగా చిత్రీకరిస్తున్నారురని డాక్టర్ బరిగెల శివ గట్టిగా హెచ్చరించారు.ఒకవైపు యువత ప్రశ్నించడం నేర్చుకోవాలని రాజకీయ నాయకులే ప్రోత్సహిస్తుండగా ప్రశ్నిస్తున్న యువతపై అధికార బలప్రయోగం అంచలంచలుగా పెరిగిపోతుందని మందలించారు.దేశంలో పెరిగిపోతున్న దాడులు ఇబ్బందులు అక్రమ పరిపాలనలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తూ ముందుకు వచ్చి సమాజాన్ని ప్రభావితం చేస్తూ ప్రభుత్వాలపై విరుచుకుపడి ప్రశ్నిస్తున్న యువతను కనికరం లేకుండా దాడులు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ప్రభుత్వాల పనితీరును ప్రశ్నించకూడదు అంటే రాజకీయ నాయకులు ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నాక ప్రజలకు ఇచ్చిన హామీలను సకాలంలో నెరవేరిస్తే యువత ఎందుకు ప్రశ్నిస్తారు అంటూ నిలదీశారు.భారతదేశాన్ని అందరానంత దూరాన అప్పుల్లోనికి నెట్టి దేశ రాజకీయాలను ఇలాగే పరిపాలిస్తాం మమ్మల్ని ఎవరు

- మిగతా 2లో..

## ఆరోగ్య శాఖ మంత్రి సోదరుడు రామచంద్రను కలిసిన డాక్టర్ బరిగెల శివ

రామచంద్రతో ఆత్మీయంగా భేటీ అయిన డాక్టర్ బరిగెల శివ

శాలువాతో ఘన సన్మానం, శుభాకాంక్షలు

ప్రజా సమస్యలు, సంక్షేమంపై సుదీర్ఘ చర్చ

సామాజిక న్యాయంపై ప్రత్యేకంగా అభిప్రాయాల మార్పిడి

యువత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతిపై దృష్టి

ప్రజలకు చేరువగా సేవలు విస్తరించాలని ఆకాంక్ష

2



## దేవాదాయ శాఖ కార్యాచరణలో అధునాతన పద్ధతి

దేవాదాయ శాఖ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి కొండా సురేఖ

దేవాదాయ శాఖను సరికొత్తగా ఆవిష్కరించే దిశలో స్టేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్స్ (సీటా) కార్యాచరణ వుండోబోతున్నది



5

## గత ప్రభుత్వాల సంకెళ్ల నుంచి బెంగాల్‌కు విముక్తి

2

బెంగాల్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మోడీ వ్యాఖ్య

## ఆత్మవిశ్వాసంతో పరీక్షకు హాజరు కండి

ఎలాంటి ఒత్తిడికి గురికావదదందన్న సిఎం రేవంత్

నీట్ పరీక్ష సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు

2





## జై భీమ్ టీవీ ప్రధాన కార్యాలయంలో ఎస్.ఎస్. రాజ్, డాక్టర్ సుగుణకర్‌లకు ఘన సన్మానం

జై భీమ్ టీవీ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన వేడుక

ఎస్.ఎస్. రాజ్ సేవలకు ప్రత్యేక గుర్తింపు

వైద్య రంగంలో డాక్టర్ సుగుణకర్ సేవలు ఆదర్శం

సమాజ సేవకులను గౌరవించడం ప్రతి సంస్థ బాధ్యత

యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న విశిష్ట వ్యక్తులు

సామాజిక న్యాయం కోసం జై భీమ్ సంస్థల కృషి

2

## రాష్ట్ర దేవాలయాల పరిపాలనకు సిటా.. ఘనంగా ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ



హైద్రాబాద్, 20 జూన్ 2026(జై భీమ్ న్యూస్)

రాష్ట్రంలోని దేవాలయాల పరిపాలన, నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ (స్టేట్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ - సిటా)ను శనివారం ఘనంగా ప్రారంభించారు. హైదరాబాద్‌లోని బొగ్గులకుంటలో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయం (ధార్మిక భవన్)లో నిర్వహించిన కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని సిటా సంస్థను ప్రారంభించారు. దేవాలయాల నిర్వహణలో ఆధునిక విధానాలను ప్రవేశపెట్టడం, అర్చకులు, ఆలయ సిబ్బందికి శిక్షణ అందించడం, భక్తులకు మెరుగైన సేవలు కల్పించడం, పరిపాలనలో పారదర్శకత పెంపొందించడం వంటి లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం సిటా సంస్థను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల పాలనలో నాణ్యతా ప్రమాణాలు పెరగనున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, శాఖ డైరెక్టర్ ఎం. హనుమంతరావు, ధార్మిక సలహాదారు ఆర్. గోవింద హరి, టీజీబీఎస్పీ అధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, సిటా డైరెక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి, సిబ్బంది నైపుణ్యాల పెంపు, భక్తులకు మరింత మెరుగైన సేవల అందజేతలో సిటా కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షకు హాజరు కండి

**ఎలాంటి ఒత్తిడికి గురికావదదన్న సిఎం రేవంత్**

**నీట్ పరీక్ష సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు**

హైదరాబాద్,జూన్20(జై భీమ్ న్యూస్):

నీట్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పునర్నిర్వహిస్తున్న ఈ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు, ఒత్తిళ్లకు గురికాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సీఎం ఓ ప్రకటన విడుదల చేశారు. వైద్య విద్యలో ప్రవేశానికి ముఖ్యమైన ఈ పరీక్ష కోసం విద్యార్థులు ఎంతోకాలంగా కృషి చేశారని పేర్కొన్నారు. తమ శ్రమ, పట్టుదలపై నమ్మకం ఉంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్షకు సంబంధించి తెలంగాణలో సుమారు 208 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 2.95 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

## గత ప్రభుత్వాల సంకెళ్ల నుంచి బెంగాల్‌కు విముక్తి

**బెంగాల్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మోడీ వ్యాఖ్య**

కోల్‌కతా,జూన్20(జై భీమ్ న్యూస్):

గత ప్రభుత్వాల హయాంలో బందీగా ఉన్న బెంగాల్ సంకెళ్ల నుంచి విముక్తి పొందిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సీఎం సువేందు అధికారి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బెంగాల్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో రక్తపాతాన్ని, ప్రాణనష్టాన్ని చవిచూసి నప్పటికీ బెంగాల్ తన అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కోల్పోలేదని ప్రధాని పేర్కొన్నారు. దేశ విభజన సమయంలో రాష్ట్రాన్ని భారత్ నుంచి విడదీయడానికి కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించినందుకు ప్రజలు కాంగ్రెస్‌కు, టీఎంసీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఒకే ఒక్క ఎన్నికల తీర్పు తెచ్చిన మార్పు రాష్ట్రవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి కంచె ఏర్పాటుకు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించలేదని ప్రధాని దుయ్యబట్టారు. ఓటుబ్యాంకు కోసం చొరబాటుదారులను రాష్ట్రంలోకి మమత అనుమతించారని ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారంలోకి వచ్చిన వెంటనే సరిహద్దుల్లో కంచె ఏర్పాటుకు భాజపా ప్రభుత్వం భూమిని కేటాయించిందన్నారు.

# ప్రశ్నిస్తే పగబడుతున్నారు

మొదటి పేజీ తరువాయి




ప్రశ్నించకూడదు అంటే ఎలా అని సూటిగా నిలదీశారు.దినదినం దేశంలో ప్రతీది ప్రమాదకరంగా మారిపోతుంటే మరోవైపు ముక్కుపచ్చలారని ప్రజలు జీవనాన్ని కొనసాగించలేక చనిపోతుంటే దేశాన్ని పరిపాలిస్తున్న నాయకులను ప్రశ్నించకూడదు అని దాడులు చేస్తుండడం వెర్రితనంగా ఉందన్నారు.ఆర్ఎస్ఎస్ సంస్థకు అన్ని వేల కోట్ల ఆస్తులు ఎక్కడ నుండి వచ్చాయని ప్రజలు ప్రశ్నిస్తున్నప్పుడు సంస్థను నడిపిస్తున్న పెద్ద మనుషులు ఎందుకు ఆధారాలను వెల్లడించలేకపోతున్నారని సూటిగా నిలదీశారు.దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో సంస్థలు నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ కు అంత డబ్బు ఎక్కడి నుండి వస్తుందంటే సమాధానం చెప్పకుండా ఆర్ఎస్ఎస్ ను ప్రశ్నించిన వాళ్లు భూమి మీద బ్రతకలేకపోయారని 70 సంవత్సరాల ముసలాయన హెచ్చరించడం దేశద్రోహం కాదా అంటూ సూటిగా అడిగారు.సామాన్య ప్రజల ముక్కుపిండి పలు రకాల పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వాలు ఆర్ఎస్ఎస్ సంస్థలు నడిపిస్తున్న ప్రైవేట్ సంస్థలపై ఎందుకు పన్నులు విధించడం లేదంటూ సూటిగా అడిగారు.పన్నుల వసూళ్లకు పాల్పడానికి అసలు ఆర్ఎస్ఎస్ సంస్థకు రిజిస్ట్రేషన్స్ ఎందుకు లేవని సూటిగా నిలదీశారు.భారతదేశ ప్రజలపై అంత జబర్దస్త్ గా పన్నులు వసూలు చేయాలని హుకుంజారి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సంస్థలపై పన్నుల చెల్లింపులు ఎందుకు మినహాయిస్తుందని ప్రశ్నించారు.భారతదేశాన్ని గౌరవిస్తున్నామని ప్రకటించుకుంటున్న ఆర్ఎస్ఎస్ దేశ ప్రజల ఆస్తులను దేశ ప్రజల సొమ్మును ఇతర దేశాల నిధులను అక్రమంగా వసూళ్లకు పాల్పడుతూ దేశ సంపదను కొల్లగొడుతూ వేలకోట్ల ఆస్తులు ఎందుకు పోగు చేసుకుంటున్నారని సూటిగా అడిగారు అసలుక్కేతే భారతదేశంలో ఆర్ఎస్ఎస్ సంస్థ దేశానికి ఏం చేద్దామని దేశ ప్రజలను మభ్యపెడుతుందో ఎవరికీ తెలియడం లేదన్నారు.ఒక రకంగా చెప్పాలంటే ప్రభుత్వ సంస్థలే ప్రభుత్వాలకు పన్నులు చెల్లిస్తున్నప్పుడు ప్రైవేట్ సంస్థలు చెల్లించకుండా వేల కోట్ల రూపాయలు నిలువ చేసుకుంటూ మనీ లాండరింగ్ కు పాల్పడడమే కాకుండా అత్యంత సంపన్నమైన భవనాలను నిర్మించుకుంటూ, సంస్థలను నిర్మించుకుంటూ రిజిస్ట్రేషన్స్ లేకుండా అనైతిక మార్గంలో అక్రమ వ్యాపారాలను అక్రమ దందాను కొనసాగిస్తూ అక్రమ సంపదను సంపాదించుకోవడం వీటన్నిటిపై ఆర్ఎస్ఎస్ పెద్దలు పక్కా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని నిలదీశారు.ప్రశ్నిస్తున్న యువత పైన చదువుకుంటున్న యువత పైన నిరుద్యోగ యువత పైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది ఆర్ఎస్ఎస్ మూకలేనంటూ గుర్తు చేశారు.ఆర్ఎస్ఎస్ సంస్థ దేశవ్యాప్తంగా బిజెపి నేతలను తయారు చేసిందని దంకాభజన కొట్టుకుంటున్న సందర్భంలో బిజెపి పార్టీ వ్యక్తిగతంగా వేలకోట్ల రూపాయలను అక్రమ పన్నుల వసూళ్ల రూపంలో పాల్పడి దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నదని బిజెపి పార్టీ పోగు చేసుకున్న అక్రమ సంపద సూటిగా తెలియజేస్తుందన్నారు.అదేవిధంగా ఆర్ఎస్ఎస్ సంస్థ 12 సంవత్సరాలుగా వేల కోట్ల ఆస్తులను, వేలకుపైగా సంస్థలు లక్షల కొలది కార్యకర్తలను తయారు చేసుకొని దేశ భవిష్యత్తుపై దాడులు చేస్తున్నారని తీవ్రంగా మందలించారు. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవస్థలను నడుపుకుంటున్నామని ప్రకటించుకున్నప్పుడు ఆర్ఎస్ఎస్ ఆస్తుల వివరాలను తెలపడానికి ఎందుకు భయపడుతున్నారు అంటూ సూటిగా నిలదీశారు.దేశ యువతలో ప్రశ్నించే తత్వం పెరిగితే ఆర్ఎస్ఎస్ ప్రభావం పూర్తిగా తగ్గిపోతుందని యువతను చదువుకొనివ్వకుండా ప్రభుత్వ ఉద్యోగాలకు అవకాశం పొందుకోనివ్వకుండా అడ్డుపడుతూ ,దళితులను క్రైస్తవులను ముస్లింలను ఇతర అణగారిన వర్గాలైన బహుజనులను తీవ్రంగా కొట్టి చంపడమే కాకుండా న్యాయస్థానాలను చట్టాలను పూర్తిగా శాసిస్తూ అక్రమమైన మార్గంలో దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని వీటన్నిటికీ సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు.నిజాలను ప్రస్తావించాల్సి వస్తే కేవలం చిన్న చిన్న ట్రస్టులు చిన్న చిన్న సొసైటీలు కొనసాగిస్తున్న వ్యక్తులే పకడ్బందీ రిజిస్ట్రేషన్ తో పాటు ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు పనులు చెల్లిస్తూ నిజాయితీగా ఉంటున్న సందర్భాల్లో దేశవ్యాప్తంగా ఉన్నతమైన సంస్థను నిర్మించుకున్న ఆర్ఎస్ఎస్ మాత్రం ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రభుత్వాలకు ఎలాంటి పన్నులు చెల్లించకుండా ఇలాగే వ్యవహరిస్తాం ప్రభుత్వాలే కాదు కదా ఎవరు కూడా ఆర్ఎస్ఎస్ ప్రశ్నించకూడదని ప్రభుత్వాలతో ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న అధికార వ్యవస్థలను చెప్పు చేతుల్లో పెట్టుకొని ఆర్ఎస్ఎస్ ఆగడాలను ప్రశ్నిస్తున్న వ్యక్తులపైనకు ఉసిగొల్పుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు న్యాయ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుండడమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని తీవ్రంగా అవమాన పరుస్తున్నారని హెచ్చరించారు.

**ఆర్ఎస్ఎస్ వల్ల దేశానికి జరిగిన నష్టం..ప్రభుత్వ సంస్థలు అస్తగతం.**

కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి తట్టుకోలేక కేంద్ర ప్రభుత్వ దాడులను తట్టుకోలేక ఆర్థికంగా తీవ్రమైన నష్టాల్లో కూరుకుపోతున్న ప్రభుత్వ యంత్రాంగాలు ఒక్కొక్కటిగా పూర్తిగా అస్థగతం అవుతున్నాయని తెలిపారు.అలాంటి వాటిపై స్పందిస్తున్న యువతను మాత్రం వెంటాడి దాడులు చేయిస్తున్నారని హెచ్చరించారు.గల్వాన్ లో 20 మంది భారతీయు సైనికులు చంపబడిన తర్వాత చైనాకు సమాధానం చెప్పాల్సిన సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం టిక్ టాక్ నిషేధించారని వాటిని ప్రశ్నిస్తున్న యువతపై కిరాతక దాడులకు పాల్పడుతున్నారన్నారు.మణిపూర్ లో మూడు సంవత్సరాలుగా క్రైస్తవులపై జరుగుతున్న విచక్షణారహితమైన దాడులను నియంత్రించాల్సిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలకు శాంతియుత మార్గాలను ఏర్పరచాల్సింది పోయి ఆర్ఎస్ఎస్ అరాచక శక్తుల చేతుల్లో మణిపూర్ రాష్ట్రాన్ని మంటల్లో కాలే విధంగా చేస్తూ మహిళలను వివస్త్రలను చేసి రోడ్లపై తిప్పుతున్నారని లెక్కలేనంత మంది ప్రజలను చంపుతున్నారని వీటిని ప్రశ్నిస్తున్న యువతపై దేశద్రోహులనే ముద్ర వేస్తున్నారని అలా ప్రశ్నిస్తున్న యువతపై దాడులు చేస్తున్న ప్రభుత్వము ప్రభుత్వ అనుబంధ సంస్థలైన ఆర్ఎస్ఎస్ అలాంటి దాడులకు పాల్పడుతున్న వ్యక్తులు యావత్ భారత జాతి తలదించుకునే విధంగా చేస్తున్నారని మండిపడ్డారు.నీట్ పేపర్ లీకేజ్ లను ప్రశ్నిస్తున్న యువతపై దేశవ్యాప్తంగా ఏ విధమైనటువంటి దాడులకు పాల్పడుతున్నారో దేశ ప్రజలందరూ చూస్తుండగా వాటిని నియంత్రించేందుకు టెలిగ్రామ్ ను నిషేధించారని ఇది ఎంత సిగ్గుమాలిన చర్యనో కేంద్ర ప్రభుత్వ నాయకులు బయట పెట్టాలన్నారు.నల్లధనాన్ని అరికట్టేందుకు కరెన్సీ నోట్లను నిషేధించి దేశాన్ని ఎంత ఆర్థికపరమైన వ్యవస్థలోనికి నెట్టివేశారు వాటన్నిటినీ ప్రశ్నిస్తున్న యువతపై దేశ ప్రజలపై కనికరం లేని కసాయితనాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.పరీక్షల్లో జరుగుతున్న కాఫీ ఆపేందుకు ఇంటర్నెట్ ను నిషేధించారని యువత ప్రశ్నిస్తున్న సందర్భంలో మానసిక వేధింపులకు గురిచేస్తూ పరీక్ష పద్ధతులను మార్చి మార్చి పెడుతూ యువత ప్రాణాలను తీస్తున్నారని విద్యార్థుల బలవర్మరణాలకు కారకులవుతున్నారని తెలిపారు,విమర్శలను అడ్డుకునేందుకు సోషల్ మీడియా ఖాతాలను నిషేధిస్తూ ఉండడమే కాకుండా బిజెపి ప్రభుత్వంపై బీజేపీ పార్టీపై ఆర్ఎస్ఎస్ వ్యవస్థలపై సోషల్ మీడియాలో దేశ ప్రజలను ఆలోచింపజేస్తున్న వివిధ సోషల్ మీడియా ఛానల్ పై చావు దెబ్బ కొట్టే విధంగా ఆర్ఎస్ఎస్ శక్తులు అకారణమైన దాడులకు పాల్పడుతున్నారని పెద్ద ఎత్తున మండిపడ్డారు.ప్రైవేట్ వ్యవస్థయైన ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా సిద్ధపాటు చేసుకున్న సభ్యత్వాలను బహిరంగపరిచి వాళ్లతో ఏ విధమైనటువంటి కార్యకలాపాలను కొనసాగిస్తుందో దేశ ప్రజలకు తీయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రశ్నించడమే నేరమని ప్రశ్నిస్తున్న వ్యక్తులపై ప్రభుత్వాలతో గాని చట్టాలతో గాని న్యాయస్థానాలతో గాని సంబంధాలు లేకుండా ప్రజల ప్రాణాలను తీస్తున్న ఆర్ఎస్ఎస్ వ్యవస్థకు దేశ ప్రజలే బుద్ధి చెప్పాలని సూచించారు.సుమారుగా కోటి మందికి పైగా దళితులను ఆర్ఎస్ఎస్ సంస్థలో, ఏబీవీపీ సంస్థలు సభ్యత్వాలు నమోదు చేయించుకున్నప్పటికిని అదే సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు మంత్రులు ఆర్ఎస్ఎస్ వ్యవస్థ వివరాలను ప్రశ్నిస్తున్న సందర్భంగా దళితులు ప్రశ్నించకూడదని రహస్య రాజకీయ కోణాలను రహస్యమైన ప్రైవేట్ వ్యాపారాలను చేస్తుండడం దేశవ్యాప్తంగా ఒక ఆర్ఎస్ఎస్ కు మాత్రమే చెల్లుబాటు అవుతుందని నిలదీశారు.కర్ణాటక హోం శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే ప్రశ్నించిన విధానం దేశంలోనే అన్ని ప్రభుత్వాల హోం మంత్రులు ఆర్ఎస్ఎస్ నడిపిస్తున్న సంస్థల రిజిస్ట్రేషన్ పై నిలదీయాలని ఆయా రాష్ట్రాలకు ఆర్ఎస్ఎస్ పన్నుల చెల్లింపుకు మినహాయింపు కాదని గుర్తుచేస్తూ 100 సంవత్సరాలుగా భారతదేశానికి చెల్లించాల్సిన పన్నులను చెల్లించి నూతనంగా రిజిస్ట్రేషన్ చేసుకుని భారత రాజ్యాంగ నియమాలకు ఆయా ప్రభుత్వ చట్టాలకు లోబడి ఉండాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థ అక్రమమైన వ్యవస్థగా గుర్తింపును అందుకుంటున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థను నిర్మూలించాలని వాటితో పాటు దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ సంస్థ సంపాదించుకున్న ఆస్తులను ప్రభుత్వాల ఆధీనంలోని తీసుకోవాలన్నారు.ఆర్ఎస్ఎస్ ను ప్రశ్నించడానికి కులాలతో మతాలతో సంబంధం లేదని భారతీయునిగా రాజ్యాంగ పరిధిలో జీవిస్తున్న ప్రతి వ్యక్తి ఎవరినైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని గుర్తు చేశారు.దేశంలో జరుగుతున్న అల్లర్లకు దేశంలో జరుగుతున్న దాడులకు దేశంలో జరుగుతున్న మతకల్లోలాలతో దేశంలో జరుగుతున్న ప్రభుత్వ వ్యవస్థల నిర్మూలనకు దేశంలో జరుగుతున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరంగా మార్చబడడానికి దేశంలో ఏర్పడుతున్న ఆర్థిక సంక్షోభావానికి దేశంలో కొనసాగించబడుతున్న విద్యారంగా నిర్మూలనకు దేశంలో కొనసాగించబడుతున్న పేపర్ లీకేజ్ లకు దేశంలో అంతరించిపోతున్న ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు పూర్తి బాధ్యులుగా ఆర్ఎస్ఎస్ సంస్థ యజమానే కారణమని భావించడమే కాకుండా దేశంలో ఆర్ఎస్ఎస్ వ్యక్తులు సామాన్య ప్రజలపై చేస్తున్న దాడులను చట్టపరిదిలోనికి తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.దేశవ్యాప్తంగా ప్రభుత్వ వ్యవస్థలను అస్థగతం చేస్తూ ఆర్ఎస్ఎస్ వ్యవస్థలను అభివృద్ధి పరచుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని సహకారంగా సహాయంగా వాడుకుంటున్న ఆర్ఎస్ఎస్ సంస్థ దేశం మొత్తాన్ని ప్రైవేటు పరం చేసి భారతదేశ రాజకీయాలను ఆర్ఎస్ఎస్ గుప్పిట్లో పెట్టుకుని దేశ సంపదను దేశ ఆర్థిక వణారులను దోచుకోవడమే కాకుండా దేశాన్ని అదోగతి పాలు చేసి దేశాన్ని నాశనం చేయడం కొరకు సర్వం కృషి చేస్తున్నారని హెచ్చరించారు.విద్యార్థులు పరీక్షలు రాస్తున్న సందర్భంలో తీవ్రంగా ఇబ్బందులు పెట్టే క్రూరమైన పరిజ్ఞానవంతులందరు దేశద్రోహం లాంటి పనులకు పూనుకుంటున్న ఆర్ఎస్ఎస్ శక్తులేనని దేశ ప్రజలు గుర్తించాలన్నారు.ఉద్యోగాల కోసం సిద్ధపడుతున్న యువతపై ప్రత్యక్ష దాడులు చేయిస్తూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కష్టపడి చదువుకున్న నిరుద్యోగ యువత అన్ని రాష్ట్రాలలో లైబ్రరీలను సెంట్రల్ లైబ్రరీలను ఉపయోగించుకొని పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ ఉద్యోగ పోటీ పరీక్షలకు తీవ్రంగా కష్టపడి చదువుకుంటుండగా దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో లైబ్రరీలను మూసి వేయిస్తున్నారని అది ఎంతటి హీనమైనదో నిరుద్యోగ యువత, మేధావి యువత పసిగట్టాలన్నారు.మొత్తం మీద కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ రెండు ఏకమై దేశ యువతను నాశనం చేయడంతో పాటు దేశ ఆర్థిక వనరులను దోచుకుంటూ దేశాన్ని అధోగతి పాలు చేయడానికి సంపూర్ణ సిద్ధులుగా ముందుకు సాగుతున్నారని హెచ్చరించారు.ఏదో ఒక రోజు ఆర్ఎస్ఎస్ ఆగడాలు బయటపడక తప్పదని ఆర్ఎస్ఎస్ అక్రమంగా సంపాదిస్తున్న ఆస్తులన్నీ చట్టపరంగా న్యాయపరంగా ప్రభుత్వాల ఆధీనంలోనికి రాబడతాయన్న సంగతిని మర్చిపోకూడదని గుర్తు చేశారు.దేశంలోని ప్రతి నిరుద్యోగ యువత ప్రతి మేధావి యువత సోషల్ మీడియాను అదునాదనమైన పద్ధతిలో ఉపయోగించుకుంటూ దేశ ప్రజలను ఎప్పటికప్పుడు మేలుకునే విధంగా చేయాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆగడాలపై పోరాటాలు మొదలవుతున్నాయని రాజకీయ ప్రైవేట్ సంస్థల నియమాలపై కరుడుగట్టిన ఉద్యమాలు జరగబోతున్నాయని హెచ్చరించారు.దేశ యువత మేల్కొంటున్న కొలది అసాంఘిక శక్తుల అగడాలు నశించిపోక తప్పదు అన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వ్యవస్థలు అస్తగతమవుతున్న సందర్భంలో ప్రభుత్వ వ్యవస్థలను కాపాడుకోవడమే కాకుండా దేశ ప్రజలకు రక్షణగా నిలవాలని దేశ యువతకు పిలుపునిచ్చారు.



# జై భీమ్ టీవీ ప్రధాన కార్యాలయంలో ఎస్.ఎస్. రాజ్, డాక్టర్ సుగుణకర్‌లకు ఘన సన్మానం





**హైద్రాబాద్, 20 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

సమాజ సేవ, వ్యాపారాభివృద్ధి, సామాజిక చైతన్య రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఎస్.ఎస్. రాజ్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సుగుణకర్‌లకు హైదరాబాద్‌లోని జై భీమ్ టీవీ ప్రధాన కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జై భీమ్ టీవీ మరియు జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం మాట్లాడిన డాక్టర్ బరిగెల శివ, సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి గౌరవించడం ప్రతి సంస్థ బాధ్యత అని అన్నారు. వ్యాపార రంగంలో విజయవంతంగా ముందుకు సాగుతూ అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఎస్.ఎస్. రాజ్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అలాగే వైద్య రంగంలో ప్రజలకు సేవలందిస్తూ మానవతా విలువలను చాటుతున్న డాక్టర్ సుగుణకర్ సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఇలాంటి వ్యక్తులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. జై భీమ్ సంస్థలు ఎల్లప్పుడూ సామాజిక న్యాయం, సమానత్వం, మానవతా విలువల కోసం పనిచేస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవలో ముందుండే వ్యక్తులను గుర్తించి సన్మానించే కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. సన్మానానికి స్పందించిన ఎస్.ఎస్. రాజ్, డాక్టర్ సుగుణకర్‌లు తమకు లభించిన గౌరవం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సమాజానికి మరింత సేవ చేయాలనే బాధ్యతను ఈ సన్మానం మరింత పెంచిందని పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం తమ వంతు కృషిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీ9 రిపోర్టర్ ఉపేందర్, సుధాకర్‌తో పాటు పలువురు మీడియా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, జై భీమ్ సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఎస్.ఎస్. రాజ్, డాక్టర్ సుగుణకర్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. ఆత్మీయత, పరస్పర అభినందనల మధ్య జరిగిన ఈ సన్మాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. సమాజ సేవలో విశిష్ట పాత్ర పోషిస్తున్న వ్యక్తులకు జై భీమ్ సంస్థలు అందించిన ఈ గౌరవం పలువురి ప్రశంసలను అందుకుంది.

# ఆరోగ్య శాఖ మంత్రి సోదరుడు రామచంద్రను కలిసిన డాక్టర్ బరిగెల శివ

**హైద్రాబాద్, 20 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సోదరులు, ప్రజలతో ఆత్మీయ సంబంధాలు కలిగి సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న రామచంద్రను జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా వారి ఛాంబర్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పలు సామాజిక, ప్రజా సమస్యలు, ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, యువత అభివృద్ధి, ఆరోగ్య రంగంలో ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం రామచంద్ర చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ముఖ్యంగా సామాజిక సేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలబడే నాయకత్వం నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న రామచంద్ర భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రజాసేవ అందించాలని ఆకాంక్షించారు. సమాజంలోని అణగారిన వర్గాలు, పేదలు, యువత, మహిళల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి మరింత విస్తృత స్థాయిలో కొనసాగాలని కోరుకున్నారు. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత మందికి చేరువ కావాలని ఆకాంక్షించారు. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు. సమాజాభివృద్ధి, ప్రజా సేవల విస్తరణ, సామాజిక చైతన్య కార్యక్రమాల నిర్వహణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే మార్గాలపై కూడా చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రకు డాక్టర్ బరిగెల శివ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.



# యోగాతో ఆరోగ్యమే మహాభాగ్యం.. పింగిళి కళాశాలలో యోగా దినోత్సవం

**హన్మకొండ, 20 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**




అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల (అటానమస్)లో శనివారం ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు-1, 2, 3, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, హెల్త్ క్లబ్, జంతుశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ యోగా భారతీయుల ప్రాచీన జీవన విధానంలో అంతర్భాగమని అన్నారు. నిత్యం యోగా చేయడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, యోగా శిక్షకురాలు ఎం. శోభ మాట్లాడుతూ యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక వికాసం కలుగుతాయని పేర్కొన్నారు. ప్రాణాయామం ద్వారా శ్వాసక్రియ క్రమబద్ధీకరించబడి ఊపిరితిత్తుల సామర్థ్యం పెరగడంతో పాటు గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. అనంతరం విద్యార్థినులకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామ విధానాలను ప్రదర్శించి అభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ఈ. కవిత, డా. రామారత్నమాల, డా. వి. మమత, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ జి. జ్యోతి, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డా. పి. సుభాషిణి, ఎన్సీసీ కోఆర్డినేటర్ డా. సువర్ణ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హాసన్‌పర్తి మండలంలో అక్రమ ఇసుక డంపులపై ఉక్కుపాదం

**రెవెన్యూ--మైనింగ్--పోలీసుల సంయుక్త దాడులు**
**మడిపల్లి శివారులో భారీగా నిల్వ చేసిన ఇసుక స్వాధీనం**
**అక్రమ ఇసుక మాఫియాపై కఠిన చర్యలకు అధికారుల హెచ్చరిక**





**హన్మకొండ జిల్లా/హాసన్‌పర్తి, 20 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హాసన్‌పర్తి మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపారు. మండలంలోని మడిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో వాగు నుంచి అక్రమంగా తరలించి ఓ నివాసం వద్ద భారీగా డంపింగ్ చేసిన ఇసుక నిల్వలను రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖల అధికారులు సంయుక్తంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. హాసన్‌పర్తి మండల తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ఆర్ఐ ఫాజిల్, జీపీఓ రమాదేవి, మైనింగ్ శాఖ అధికారి సంతోష్, హాసన్‌పర్తి ఎస్ఐ దేవేందర్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తవ్వి, ఇంటి సమీపంలో భారీగా నిల్వ చేసినట్లు అధికారులు గుర్తించారు. అధికారులు ఇసుక నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి పరిమాణాన్ని అంచనా వేయడంతో పాటు మార్కెట్ విలువను నిర్ధారించే ప్రక్రియ చేపట్టారు. ప్రాథమిక విచారణలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇసుకను తవ్వి నిల్వ చేసినట్లు తేలడంతో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలకు రంగం సిద్ధమైంది. అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను అధికారులు స్వాధీనం చేసుకొని, మైనింగ్ మరియు రెవెన్యూ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ప్రకృతి సంపదలను దోచుకునే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక అక్రమ తవ్వకాల కారణంగా వాగులు, వంకల సహజ స్వరూపం దెబ్బతినడంతో పాటు భూగర్భ జలాల మట్టాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతకు భంగం కలిగించడంతో పాటు ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. హాసన్‌పర్తి మండల పరిధిలోని మడిపల్లి, నాగారం, సిద్దాపూర్, అనంతసాగర్ తదితర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంయుక్త దాడులు మరింత ముమ్మరం చేస్తామని, అక్రమ ఇసుక మాఫియాపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. మడిపల్లి శివారులో జరిగిన ఈ ఆకస్మిక దాడి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అక్రమ ఇసుక మాఫియాపై అధికారులు కొరడా ఝళిపించడంతో మండల వ్యాప్తంగా అప్రమత్తత నెలకొంది. ప్రజలు తమ ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా లేదా డంపింగ్ జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖలకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. ప్రకృతి సంపదలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# వేదపండితులకు సువర్ణావకాశం.. భద్రకాళి ఆలయంలో దరఖాస్తుల ఆహ్వానం

**వరంగల్, జూన్ 20 (జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళి దేవస్థానంలో వైదిక సేవల నిర్వహణ కోసం అర్హులైన వేదపండితుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రామక సునీత తెలిపారు. దేవస్థానంలో నిర్వహించే నిత్యపూజలు, ప్రత్యేక ఉత్సవాలు, వైదిక, ధార్మిక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వైదిక స్మార్త ఆగమం, శైవిక క్రతువులు, కృష్ణయజుర్వేద అధ్యయనంలో ప్రావీణ్యం కలిగిన పండితులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు కనీసం 8 నుంచి 12 సంవత్సరాలపాటు వేద విద్యను అభ్యసించి ఉండటంతో పాటు పౌరోహిత్యం, అగ్నిహోత్రం, బ్రహ్మయజ్ఞం తదితర సాంప్రదాయ కర్మకాండాల నిర్వహణలో అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. అలాగే కనీసం 10 సంవత్సరాల శాస్త్ర అధ్యయనం పూర్తి చేసి ఉండాలని, అర్హతలు కలిగిన వారికి దేవస్థానంలో సేవలందించే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తు ఫారాలను జూన్ 21వ తేదీ నుంచి శ్రీ భద్రకాళి దేవస్థానం కార్యాలయంలో పొందవచ్చని, పూర్తిగా నింపిన దరఖాస్తులను జూన్ 27వ తేదీ లోపు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. అర్హులైన వేదపండితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవస్థాన అధికారులు కోరారు.



జై భీమ్ POWER OF PEOPLE

# దేవాదాయ శాఖ కార్యాచరణలో అధునాతన పద్ధతి





**దేవాదాయ శాఖ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి కొండా సురేఖ**
**దేవాదాయ శాఖను సరికొత్తగా ఆవిష్కరించే దిశలో స్టేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్స్ (సీటా) కార్యాచరణ వుండోబోతున్నది**
**అర్చకులు, ఉద్యోగులు కలిసి సమన్వయంతో పనిచేస్తేనే దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అమలుచేస్తున్న కార్యక్రమాలు విజయవంతమవుతాయి**
**దేవాదాయశాఖ మంత్రిగా తన చేతులు మీదుగా ఈ కార్యాలు జరగాల్సి వుండటం దైవేచ్ఛ.**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో దేవాలయాల అభివృద్ధి, చేపడుతున్న ధ్యాత్మిక కార్యక్రమాలు రాష్ట్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాయి**
**అర్చకులు, ఉద్యోగులు నిష్టతో పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆధ్యాత్మిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ పిలుపు**
**శనివారం హైదరాబద్ బొగ్గులకుంటలోని దేవాదాయశాఖ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ (స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్) ను ప్రారంభించిన మంత్రివర్యులు కొండా సురేఖ**
**గత వారం 26 మంది ఈవోలకు గ్రేడ్ 2 నుంచి గ్రేడ్ 1 ఈవోలుగా పదోన్నతితో పాటు, 'అర్చక, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు' ప్రయోజనాల పెంపు ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ**
**నేడు 38 మంది దేవాలయ ఉద్యోగులకు గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 2 ఉద్యోగులుగా ప్రమోషన్స్**
**పలువురు దేవాలయ ఉద్యోగులకు 'అర్చక, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు' ఆర్థిక ప్రయోజనాల అందజేత**
**మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో దేవాలయాల అభివృద్ధి, పదోన్నతులు, సంక్షేమ చర్యలు, పాలనా సంస్కరణలను విజయవంతంగా అమలు చేస్తూ అద్భుతమైన ప్రగతిబాటలో దేవాదాయ శాఖ**

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

దేవాలయ పరిపాలనలో నైపుణ్యాభివృద్ధి, ఆధునిక నిర్వహణ విధానాల అమలుకు ఉద్దేశించిన స్టేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్స్ శిక్షణలో తెలంగాణ దేవాదాయ శాఖ దేశంలోనే ఉన్నతస్థానంలో నిలుస్తుందన్న నమ్మకముందని దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. అర్చకులు, ఉద్యోగులు కలిసి సమన్వయంతో పనిచేస్తేనే దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అమలుచేస్తున్న కార్యక్రమాలు విజయవంతమవుతాయని పేర్కొన్నారు. దైవాజ్ఞ లేనిదే ఏ కార్యం జరగదనీ, దేవాదాయశాఖ మంత్రిగా తన చేతులు మీదుగా ఈ కార్యాలు జరగాల్సి వుండటం దైవేచ్ఛ అని మంత్రి సురేఖ తెలిపారు. ఈ రోజు హైదరాబాద్‌లోని బొగ్గులకుంటలో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయం (ధార్మిక భవన్) లో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ (స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, డైరెక్టర్ ఎం. హనుమంతరావు, ధార్మిక సలహాదారు ఆర్. గోవింద హరి, స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, అడిషనల్ కమిషనర్లు శ్రీనివాస్, జ్యోతి, రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ లు వినోద్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ సుబ్రహ్మణ్య ప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఉద్యోగుల సంక్షేమం, పాలనా సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధికి స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో కొత్త దిశను నిర్దేశించనున్నామని అన్నారు. దేవాదాయ శాఖను సరికొత్తగా ఆవిష్కరించే దిశలో స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాచరణ వుండోబోతున్నదని మంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత 12 ఏళ్ళకు స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ను పునః ప్రారంభించుకోవడం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ తీరుకు నిదర్శనమన్నారు. ఆలయాల పరిపాలన, సిబ్బంది శిక్షణ, కొత్త సాంకేతికత అమలు దిశగా అవసరమైన విధానాలను, శిక్షణా కార్యక్రమాలను స్టేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్స్ చేపడుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ సంస్థ ఆధ్యర్యంలో శిక్షణ పొందిన అర్చకులు, ఉద్యోగుల నిర్వహణలో దేవాలయాల నిర్వహణ, దేవాలయ భూముల సంరక్షణ, దేవాలయ ఆదాయ నిర్వహణ తదితర అంశాల్లో కొత్త ఒరవడి ప్రారంభవుతుందన్న ఆశాభావాన్ని మంత్రి సురేఖ వ్యక్తం చేశారు. దేవుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని, దేవాదాయశాఖ మంత్రిగా తన ఆధ్వర్యంలో దేవాలయాల వికాసం, ఉద్యోగుల సంక్షేమానికి చేపడుతున్న చర్యల పట్ల మంత్రి సురేఖ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతస్థాయి ఉద్యోగుల వరకు, దేవాలయ సిబ్బంది మొత్తం ఈ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందితే వచ్చే ఫలితాలు అద్భుతంగా వుంటాయని మంత్రి సురేఖ పేర్కొన్నారు. అర్చకులు, ఉద్యోగులు నిష్టతో పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆధ్యాత్మిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలాజా రామయ్యర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ క్రియాశీలంగా లేని కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. దేవాలయాల నిర్వహణ, ఉద్యోగుల సంక్షేమం పట్ల ఎంతో నిబద్ధత కలిగిన మంత్రి కొండా సురేఖ చొరవతో స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ను ప్రారంభించుకోవడం సంతోషంగా వుందని తెలిపారు. స్టేట్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్యర్యంలో దేవాదాయ శాఖ ఖ్యాతి ఇనుమడిస్తుందని డైరక్టర్ హనుమంతరావు అన్నారు. ఉద్యోగులందరినీ స్టేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ లో సాంకేతిక పై శిక్షణ కార్యక్రమాలు, అర్చకులు, వైదిక సిబ్బందికి ఆరాధన, ఆగమశాస్త్రాలు, ఉత్సవ సంప్రదాయ పద్ధతులుతో శిక్షణా కార్యక్రమాలుంటాయని తెలిపారు. రాబోయే మూడు రోజుల్లో (పనిదినాల్లో) "దేవాలయ సంస్కృతి-ఆగమ శాస్త్రాలు"అంశం పై ధార్మిక భవన్ తో పాటు భద్రాచలం, యాదగిరి గుట్ట, వేములవాడ తదితర క్షేత్రాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

**పదోన్నతులు..**

ఈ సందర్భంగా 18 మంది ఉద్యోగులకు 'ట్రాన్స్ ఫర్ ఆఫ్ సర్వీస్' కింద సీనియర్ అసిస్టెంట్లుగా, మరో 20 మంది ఉద్యోగులకు గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 2 ఈవోలుగా దేవాదాయ శాఖ పదోన్నతులు కల్పించింది. వీరంతా మంత్రి కొండా సురేఖ గారి చేతుల మీదుగా పదోన్నతుల ఉత్తర్వులు అందుకున్నారు. ఆర్థిక ప్రయోజనాలు.. 'అర్చక, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి' ద్వారా రిటైరైన పలువురు ఉద్యోగులు మంత్రి సురేఖ చేతుల మీదుగా ఆర్థిక ప్రయోజనాలను అందుకున్నారు. సంక్షేమనిధి ప్రయోజనాలను పెంచిన తర్వాత వర్తించే మొత్తాన్ని గ్రాట్యుటీ రూపంలో ఓ ఉద్యోగి అందుకున్నారు.

## యోగాతో ఆరోగ్యమే మహాభాగ్యం.. పింగిళి కళాశాలలో యోగా దినోత్సవం



**హన్మకొండ, 20 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల (అటానమస్)లో శనివారం ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు-1, 2, 3, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, హెల్త్ క్లబ్, జంతుశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ యోగా భారతీయుల ప్రాచీన జీవన విధానంలో అంతర్భాగమని అన్నారు. నిత్యం యోగా చేయడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, యోగా శిక్షకురాలు ఎం. శోభ మాట్లాడుతూ యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక వికాసం కలుగుతాయని పేర్కొన్నారు. ప్రాణాయామం ద్వారా శ్వాసక్రియ క్రమబద్ధీకరించబడి ఊపిరితిత్తుల సామర్థ్యం పెరగడంతో పాటు గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. అనంతరం విద్యార్థినులకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామ విధానాలను ప్రదర్శించి అభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ఈ. కవిత, డా. రామారత్నమాల, డా. వి. మమత, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ జి. జ్యోతి, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డా. పి. సుభాషిణి, ఎన్సీసీ కోఆర్డినేటర్ డా. సువర్ణ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండ్ల సింగారంలో గుడిసెల కూల్చివేతను ఖండించిన ఎఐవైఎఫ్





**హన్మకొండ, 20 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

గుండ్ల సింగారంలోని కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నగర్‌లో పేదలు నిర్మించుకున్న గుడిసెల కూల్చివేతను ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి తీవ్రంగా ఖండించారు. సుమారు 300కు పైగా నిరుపేద కుటుంబాలు నివసిస్తున్న గుడిసెలను ఎలాంటి ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా రెవెన్యూ, పోలీసు అధికారులు కూల్చివేయడం అమానవీయ చర్య అని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా తలదాచుకునేందుకు గుడిసెలు నిర్మించుకున్న పేద ప్రజలపై మాత్రమే అధికారులు దౌర్జన్యంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. పేదలకు నివాస హక్కు రాజ్యాంగబద్ధమైన హక్కు అని, వారికి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే వారిని నిరాశ్రయులను చేయడం బాధాకరమని చెప్పారు. జీవనోపాధి కోసం కష్టపడుతున్న కార్మికులు, దినసరి కూలీలు, పేద కుటుంబాలను రోడ్లపైకి నెట్టివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని గుండ్ల సింగారంలో జరుగుతున్న కూల్చివేతలను నిలిపివేయాలని, బాధిత కుటుంబాలకు తమ గుడిసెలను పునర్నిర్మించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే నిరాశ్రయులైన కుటుంబాలకు తక్షణ సహాయం, పునరావాసం కల్పించడంతో పాటు పేదలకు శాశ్వత నివాస స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో గతంలో జరిగిన గుడిసెల కూల్చివేత ఘటనను గుర్తు చేస్తూ, అదే తరహా పరిస్థితులు ఇప్పుడు గుండ్ల సింగారంలో పునరావృతం కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పేదల గృహ హక్కులు, సామాజిక న్యాయం, గౌరవప్రదమైన జీవన హక్కుల కోసం ఎఐవైఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి స్పష్టం చేశారు.

## మెడికవర్ హాస్పిటల్ వైట్‌ఫీల్డ్ మరియు కన్నమంగళ వార్డు అపార్ట్‌మెంట్ సొసైటీల మధ్య అవగాహన ఒప్పందం

**నివాసితులకు ఉచిత ఆరోగ్య సంరక్షణ సేవల ప్రకటన**

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

సామాన్య ప్రజలకు ఆరోగ్య సంరక్షణ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో, మహాదేవపుర శాసనసభ నియోజకవర్గంలోని కన్నమంగళ మరియు సీగేహళ్లి వార్డులకు చెందిన వివిధ అపార్ట్‌మెంట్ సొసైటీలు ( ఆర్ డబ్ల్యు ఎ ) మరియు మెడికవర్ హాస్పిటల్ వైట్‌ఫీల్డ్ మధ్య కన్నమంగళ వార్డులోని సుమధుర ఈడెన్ గార్డెన్స్ అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో ఒక అవగాహన ఒప్పందం ( ఎమ్‌ఒయు)పై సంతకాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మహాదేవపుర శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మంజుల అరవింద్ లింబావళి మరియు మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ శ్రీ కృష్ణమూర్తి హాజరయ్యారు. వారు రిబ్బన్ కత్తిరించి మెడికవర్ హాస్పిటల్ యొక్క ఉచిత అంబులెన్స్ సేవను ప్రారంభించారు. ఈ ఒప్పందం ద్వారా, కన్నమంగళ వార్డులోని 70కి పైగా అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న వేలాది మంది నివాసితులకు ఆరోగ్య సేవలు అందించబడతాయి. ఇందులో భాగంగా ప్రతి కుటుంబానికి ఉచిత కుటుంబ ఆరోగ్య కార్డు, 24ఇ7 ఉచిత అంబులెన్స్ సేవ, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షా శిబిరాలు, ఆసుపత్రిలో ప్రాధాన్యతా చికిత్స సౌకర్యాలు మరియు వైద్య సేవలపై ప్రత్యేక రాయితీలు కల్పించబడతాయి. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ శ్రీ కృష్ణమూర్తి మాట్లాడుతూ, "ఈ ఒప్పందం ద్వారా, సుమారు 70 అపార్ట్‌మెంట్ల నివాసితులకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి ఒక ముఖ్యమైన ప్రయత్నం జరిగింది. మెడికవర్ ఆసుపత్రి అంబులెన్స్‌లు రోజుకు 24 గంటలూ నివాసితులకు సేవ చేయడానికి సిద్ధంగా ఉంటాయి. నివాసితులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు. తరువాత ఎమ్మెల్యే శ్రీమతి మంజుల అరవింద్ లింబావళి మాట్లాడుతూ, "మెడికవర్ హాస్పిటల్ చేపట్టిన ఈ సామాజిక బాధ్యత, ప్రజాహిత ఆరోగ్య సేవా కార్యక్రమం ప్రశంసనీయం. ఆరోగ్య రంగంలో ప్రైవేట్ సంస్థలు సామాజిక సేవలో పాలుపంచుకోవడం ఎంతో ఆనందకరమైన విషయం. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాల ద్వారా మహాదేవపుర నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అందరి సహకారం అవసరం" అని అన్నారు. ఈ కార్యక్రమానికి అపార్ట్‌మెంట్ సంఘాల కార్యవర్గ సభ్యులు, మెడికవర్ హాస్పిటల్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వందలాది మంది నివాసితులు హాజరయ్యారు.





# ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణలో నిర్లక్ష్యం సహించం





**అట్రాసిటీ కేసులు, భూ సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి**

**బ్యాక్‌లాగ్ ఖాళీలు భర్తీ చేసి రిజర్వేషన్ల అమలును కచ్చితంగా పర్యవేక్షించాలి**

**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య**


**హన్మకొండ, 20 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేదని, వారి సమస్యల పరిష్కారంలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే వివక్ష, అన్యాయాలు, దాడులు, భూకబ్జాలు, సంక్షేమ పథకాల అమలులో జాప్యం వంటి అంశాలపై రాజీ పడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవితతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ, సబ్ ప్లాన్ నిధుల వినియోగం, పౌర హక్కుల పరిరక్షణ తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఎస్సీ సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, గిరిజన సంక్షేమ శాఖ, రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ప్రణాళిక విభాగం తదితర శాఖల పనితీరును పరిశీలించిన కమిషన్ ఛైర్మన్, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలపై జరిగే అట్రాసిటీ కేసుల విషయంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కేసు నమోదు నుంచి దర్యాప్తు, ఛార్జిషీట్ దాఖలు, న్యాయపరమైన చర్యల వరకు ప్రతి దశలో వేగవంతమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాధితులకు చట్టం ప్రకారం అందాల్సిన ఆర్థిక సహాయం, రక్షణ, పునరావాసం, న్యాయ సహాయం సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా బాధితులకు నిజమైన న్యాయం అందేలా వ్యవస్థ పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. బాధితుల పక్షాన నిలబడటం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం సహించబోమని హెచ్చరించిన ఆయన, ఆ నిధులు పూర్తిగా ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల అభివృద్ధికే వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతి రూపాయి లక్ష్యానికి అనుగుణంగా ఖర్చవుతుందో లేదో జిల్లా యంత్రాంగం పర్యవేక్షించాలని సూచించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. భూములకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా రెవెన్యూ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ప్రతి నెల చివరి శనివారం నిర్వహించే పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో తహసీల్దార్లు, పోలీసు అధికారులు తప్పనిసరిగా పాల్గొని ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కార్మికులకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం చట్టబద్ధమైన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ప్రయోజనాలు అందేలా చూడాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాలు, విద్యా, ఉపాధి అవకాశాల్లో జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు వాటా కల్పించాలని సూచించారు. ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలును కచ్చితంగా పర్యవేక్షించి, సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం తప్పనిసరిగా నిర్వహించి, ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కార పురోగతిని సమీక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, సమావేశంలో ప్రజలు ప్రస్తావించిన ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మోంథా తుఫాను ప్రభావంతో గోపాలపూర్ ఊర చెరువు పరివాహక ప్రాంతాల్లో ఏర్పడిన నీటిముంపు సమస్య పరిష్కారానికి సాగునీటిపారుదల శాఖ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువులో ఉన్న సమాధుల కోసం ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి కేటాయిస్తామని వెల్లడించారు. భద్రకాళి ఆలయ పరిసరాల అభివృద్ధి విషయంలో కాలనీవాసులను బలవంతంగా ఖాళీ చేయించడం లేదని స్పష్టం చేసిన కలెక్టర్, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కుటుంబాలకు హనుమకొండ న్యూ శాయంపేటలో నిర్మించిన రెండు పడక గదుల గృహాలను కేటాయిస్తున్నామని తెలిపారు. ఉపాధి అవకాశాల కల్పనకూ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యకు జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా, జిల్లా కలెక్టర్ మొక్కను అందజేసి స్వాగతించారు. అనంతరం చెరబండ రాజు కాలనీకి చెందిన అర్హులైన కుటుంబాలకు న్యూ శాయంపేటలో నిర్మించిన రెండు పడక గదుల గృహాల కేటాయింపు పత్రాలను కమిషన్ ఛైర్మన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఆర్డీవోలు వెంకటేష్, డీఎస్ వెంకన్న, సుమ, డీసీపీ ధార కవిత, ఏసీపీలు ప్రశాంత్ రెడ్డి, నరసింహారావు, సతీష్ బాబు, ఎస్సీ-ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాలు**





**వరంగల్, 20 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించనున్న నీట్ (నీట్ – యూజీ) పరీక్షను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 15 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న నీట్ పరీక్ష బందోబస్తు ఏర్పాట్లపై శనివారం కమిషనర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించి, ఆయన పర్యవేక్షణలో భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ పరికరాలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహించే కేంద్ర బలగాలకు చెందిన సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షా పత్రాలను కేంద్రాలకు తరలించే సమయంలో, అలాగే పరీక్ష అనంతరం వాటిని సురక్షిత కేంద్రాలకు తరలించే ప్రక్రియలో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష జరుగుతున్న సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశించారు. అలాగే నీట్ పరీక్షకు సంబంధించి ఎలాంటి పుకార్లు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, సోషల్ మీడియా వేదికలపై ప్రచారమవుతున్న సందేశాలు, పోస్టులు, కథనాలపై స్టేషన్ హౌస్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష రాసేలా అన్ని రకాల భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు పూర్తి స్థాయిలో అమలు చేయాలని సంబంధిత అధికారులకు పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశించారు.

# కాకతీయ ఫిజియోథెరపీ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**వరంగల్, 20 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హంటర్ రోడ్‌లోని కాకతీయ ఫిజియోథెరపీ కాలేజ్లో ట్రాఫిక్ నిబంధనలు, వాటి ప్రాముఖ్యతపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె. సుజాత విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు మరియు లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ప్రతి వాహనానికి నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్లు ఉండాలని, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుని ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అదేవిధంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించిన ఆమె, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి సంఘటనలను ఉపేక్షించకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపక సిబ్బంది పాల్గొనగా, సుమారు 200 మంది విద్యార్థులు హాజరై ట్రాఫిక్ భద్రత, మహిళల రక్షణ అంశాలపై అవగాహన పొందారు.




# ఫుట్‌బోర్డు ప్రయాణికులనే టార్గెట్ చేసిన దొంగలు.. ముగ్గురి అరెస్టు

**కాజీపేట్, 20 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

రైలు ఫుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని మొబైల్ ఫోన్లు దోచుకుంటున్న ముగ్గురు నిందితులను కాజీపేట్ జీఆర్పీ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.48 వేల విలువైన మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, జూన్ 15న భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఫుట్‌బోర్డుపై కూర్చొని ప్రయాణిస్తున్న ప్రయాణికులను వడ్డేపల్లి చెరువు సమీపంలో లక్ష్యంగా చేసుకున్న నిందితులు, బయట నుంచి కర్రలతో కొట్టి వారి వద్ద ఉన్న మూడు సెల్‌ఫోన్లను అపహరించారు. ఈ ఘటనపై పెద్దపల్లి జిల్లా వేమునూరు గ్రామానికి చెందిన మేడి మణికంఠ ఫిర్యాదు చేయడంతో కాజీపేట్ జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాజీపేట్ జీఆర్పీ ఎస్ఐ అభినవ్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను పరిశీలించి నిందితులను గుర్తించాయి. ఈ క్రమంలో కాజీపేట్ జంక్షన్‌లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో కాజీపేట్‌కు చెందిన బల్ది మధు, సోమిడికి చెందిన దామెర వివేక్, దేవరాయ సంతోష్ ఉన్నారు. వారి వద్ద నుంచి ఐక్యూ, వివో , మోటో ఎడ్జ్ కంపెనీలకు చెందిన మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.48 వేలుగా పోలీసులు తెలిపారు.



కేసును వేగంగా ఛేదించి నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్ఐ అభినవ్, కానిస్టేబుళ్లు రాజు, నాగరాజులను కాజీపేట్ లైన్ ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్, డీఎస్పీ కృపాకర్ అభినందించారు.

**రైలు ప్రయాణికులకు పోలీసుల సూచనలు**

ఫుట్‌బోర్డుపై ప్రయాణించవద్దని, విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జీఆర్పీ అధికారులు సూచించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# నీట్ రీ-పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

### సెక్షన్ 163 కింద ఉత్తర్వులు జారీ చేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**మంచిర్యాల, 20 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

నీట్ రీ-పరీక్షల నిర్వహణ నేపథ్యంలో పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. భారతీయ నాగరిక భద్రతా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్-163 (పూర్వపు సెక్షన్-144) ప్రకారం జారీ చేసిన ఈ ఉత్తర్వులు జూన్ 21వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంచిర్యాల జోన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలలో నీట్ రీ-పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పరీక్షల కోసం పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ నిషేధాజ్ఞలను అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.

# డివిజన్ స్థాయిలో క్రియాశీలకంగా పని చేయాలి

### 51వ డివిజన్ బీఎల్ఏల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్





**హన్మకొండ, 20జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త డివిజన్ స్థాయిలో క్రియాశీలకంగా పని చేయాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని సుబేదారి ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన 51వ డివిజన్ బీఎల్ఏల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో బీఎల్ఏలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో బీఎల్వోలకు సహకరిస్తూ ఓటర్లకు ఓటు మ్యాపింగ్ చేసే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా కాపాడటంతో పాటు ప్రతి ఓటరును గుర్తించి వారి ఓటు నమోదు, మ్యాపింగ్ జరిగేలా కృషి చేయాలని సూచించారు. పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పని చేసే వారికి తగిన గుర్తింపు, అవకాశాలు తప్పకుండా ఉంటాయని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ శ్రేణులు, గులాబీ సైనికులు నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో ప్రజలకు చేసిన వాగ్దానాలు, వాటి అమలులో జరిగిన వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, స్థానిక మాజీ కార్పొరేటర్ రంజిత్ రావు, నాయకులు ఫెరోజ్, విజయ్ కుమార్, సమ్మయ్య, సుమన్, లత, శ్వేతా రెడ్డి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో యోగా సందడి





### యోగతో ఆరోగ్యం, ఏకాగ్రత, ఆనందం సాధ్యం : డిప్యూటీ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు

**హైద్రాబాద్, 20 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ పోలీస్ అకాడమీలో శనివారం ఘనంగా యోగ, ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ ఐపీఎస్ సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీలు, ట్రైనీ ఎక్సైజ్ ఎస్ఐలు, వివిధ ఇన్-సర్వీస్ కోర్సుల శిక్షణార్థులు, డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, ఫ్యాకల్టీ సభ్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీ ఫుట్‌బాల్ మైదానంలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన కార్యక్రమంలో యోగా శిక్షకులు శ్రీనివాసన్, శ్రావణ్ కుమార్, ప్రియాంక ఆధ్వర్యంలో యోగాసనాలు, ప్రాణాయామం, శ్వాసాభ్యాసాలు, ధ్యాన పద్ధతులను సాధన చేయించారు. యోగ, ధ్యానం వల్ల కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, సంపూర్ణ ఆరోగ్యానికి మార్గమని పేర్కొన్నారు. తాను గత 30 సంవత్సరాలుగా నిరంతరంగా యోగ సాధన చేస్తున్నానని, యోగ వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. మనస్సు, శరీరం, ఆత్మ మధ్య సమన్వయం ఏర్పడి ఆనందకరమైన జీవనం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజాసేవలో నిరంతరం ఒత్తిడిని ఎదుర్కొనే పోలీసు అధికారులు, సిబ్బందికి యోగ అత్యంత అవసరమని వెంకటేశ్వర్లు అన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా 61 ఏళ్ల వయస్సులోనూ వెంకటేశ్వర్లు శీర్షాసనం సహా పలు క్లిష్టమైన యోగాసనాలను ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచారు. క్రమశిక్షణతో యోగ సాధన చేస్తే వయస్సుతో సంబంధం లేకుండా ఆరోగ్యంగా, ఉత్సాహంగా జీవించవచ్చని తన ప్రదర్శన ద్వారా చాటిచెప్పారు. అనంతరం యోగా శిక్షకులను శాలువాలతో సత్కరించిన వెంకటేశ్వర్లు, తాను రచించిన యోగ పుస్తకంతో పాటు అకాడమీ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు రాంబాబు, శ్రీనివాస రెడ్డి, భరత్, వేముల శ్రీనివాసరావు, నరహరి, డీఎస్పీలు జ్ఞానేందర్ రెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, సందీప్ రెడ్డి, భాస్కర్, రామారావు, రవీందర్ రాజు, కృష్ణ, తోట శ్రీనివాసులు, తిరుపతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# హసన్‌పర్తిలో ఫర్టిలైజర్ షాపులపై ఆకస్మిక తనిఖీలు





### రైతులకు నాణ్యమైన ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు : ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్, వ్యవసాయ శాఖ ఏడీ ఆదిరెడ్డి, ఏఓ అనురాధ

**హసన్‌పర్తి, 20 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

రైతులకు నాణ్యమైన ఎరువులు అందేలా చర్యలు చేపడుతూ హసన్‌పర్తి మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసు శాఖ సంయుక్తంగా ఫర్టిలైజర్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ ఏడీ ఆదిరెడ్డి, ఏఓ అనురాధ పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా ఫర్టిలైజర్ షాపుల్లో నిల్వ ఉంచిన ఎరువుల స్టాక్, కొనుగోలు-అమ్మకాల రికార్డులు, రైతులకు జారీ చేసిన బిల్లులు, లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, గోదాముల నిర్వహణ తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న ఎరువుల నిల్వలు రికార్డులకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తగిన స్థాయిలో ఎరువుల సరఫరా చేపడుతోందని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల విక్రేతలు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎరువులను కృత్రిమ కొరత సృష్టించే విధంగా నిల్వ చేయడం, అధిక ధరలకు విక్రయించడం, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు నిర్వహించడం, అనధికారిక నిల్వలు ఉంచడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని స్పష్టం చేశారు. ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, స్టాక్ మరియు అమ్మకాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, లైసెన్స్ నిబంధనలను పాటించాలని సూచించారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, నిల్వలలో వ్యత్యాసాలు లేదా ఇతర నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నకిలీ, నాణ్యతలేని ఎరువుల విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, ఏవైనా అక్రమాలు గమనించిన వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసు శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ ఉత్పాదకత పెంపే లక్ష్యంగా ఇలాంటి సంయుక్త తనిఖీలు మండల వ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్, వ్యవసాయ శాఖ ఏడీ ఆదిరెడ్డి, ఏఓ అనురాధ, పోలీసు సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.


# పింగిళి మహిళా కళాశాల డిగ్రీ ఫలితాలు విడుదల

### ఆరవ సెమిస్టర్‌లో 93 శాతం ఉత్తీర్ణత.. విద్యార్థినులు, అధ్యాపకులకు అభినందనలు



**హన్మకొండ, 20 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) డిగ్రీ రెండవ, నాలుగవ, ఆరవ సెమిస్టర్ ఫలితాలను శనివారం విడుదల చేశారు. ఫలితాలను ప్రొఫెసర్ వీ. రామచంద్రం, కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి విడుదల చేశారు. విడుదలైన ఫలితాల ప్రకారం రెండవ సెమిస్టర్‌లో 648 మంది విద్యార్థినుల్లో 511 మంది ఉత్తీర్ణులై 79 శాతం ఫలితాలు సాధించగా, నాలుగవ సెమిస్టర్‌లో 471 మందికి గాను 346 మంది ఉత్తీర్ణులై 74 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. ఆరవ సెమిస్టర్‌లో 425 మంది విద్యార్థినుల్లో 397 మంది ఉత్తీర్ణులై 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. కళాశాల నుంచి కోర్సు పూర్తి చేసిన విద్యార్థినుల మొత్తం ఉత్తీర్ణత శాతం కూడా 93 శాతంగా నమోదైంది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వీ. రామచంద్రం మాట్లాడుతూ విద్యార్థుల విజయాల వెనుక వారి కృషి, అధ్యాపకుల అంకితభావం, ప్రిన్సిపాల్ సమర్థ పరిపాలన ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ఈ ఫలితాలు కళాశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని, భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో విజయాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ బత్తిని చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఉత్తీర్ణత శాతం పెరగడం సంతోషకరమని తెలిపారు. విజయానికి కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థినులను అభినందించారు. నూతన విద్యా సంవత్సరానికి దోస్త్ ద్వారా అడ్మిషన్లు ప్రారంభమైనందున విద్యార్థినులు కళాశాలలో ప్రవేశాలు పొందుతూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి. సుహాసిని సబ్జెక్టుల వారీగా, కోర్సుల వారీగా ఫలితాలను వివరించారు. అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ రాజిరెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఫలితాలను సకాలంలో విడుదల చేయడంలో సహకరించిన పరీక్షల నియంత్రణ విభాగానికి అధికారులు అభినందనలు తెలిపారు.


ప్రతి తండ్రి ఒక కుటుంబానికి
ఆధారం... పిల్లల కలలకు దారిదీపం...
సమాజానికి మార్గదర్శకం.
HAPPY
Father's
DAY
తండ్రి ప్రేమ
త్యాగం
అనిత్యం
తండ్రి...
మన మొదటి గురువు,
మన మొదటి హీరో,
మన జీవితానికి
మొదటి ప్రేరణ.
ప్రపంచంలోని అన్ని తండ్రులకు
హ్యాపీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్, బరిగెల శివ
జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్
"తండ్రి చూసే మార్గం పిల్లల
జీవితాన్ని విజయవంతం చేస్తుంది."
– డా. బి.ఆర్. అంబేద్కర్
JAI BHEEM TV
STRUGGLE FOR JUSTICE
జై భీమ్
దినపత్రిక
JAI BHEEM TV
MOBILE APP
Google Play లో
డౌన్‌లోడ్ చేసుకోండి
GET IT ON
Google Play
/ Jai Bheem TV
www.jaibheemtv.com
70323 73373

## ఇదిగో మా క్లీంకార.. తొలిసారి కుమార్తెను చూపించిన రామ్ చరణ్, ఉపాసన...



**చిన్నారి బర్త్‌డే సందర్భంగా ఫొటో షేర్**

**ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన ఉపాసన**

**వైరల్‌గా మారిన కుటుంబ చిత్రం**

**అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ**

**క్లీంకార చిరునవ్వు ఆకర్షణ**

మెగా అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న క్షణం ఎట్టకేలకు వచ్చింది. రామ్ చరణ్, ఉపాసన దంపతులు తమ కుమార్తె క్లీంకార ముఖాన్ని తొలిసారి ప్రపంచానికి చూపించారు. ఆమె పుట్టిన రోజు సందర్భంగా ఉపాసన తన సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటో ఇప్పుడు వైరల్‌గా మారింది. ఇప్పటివరకు కూతురు ముఖం కనిపించకుండా జాగ్రత్తపడిన ఈ జంట మూడో బర్త్‌డే రోజున అభిమానులకు ప్రత్యేక కానుక ఇచ్చింది."మా అమూల్యమైన చిన్నారి క్లీంకారకు పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ ఉపాసన తన ఫేస్‌బుక్ ఖాతాలో అందమైన తమ ఫ్యామిలీ ఫొటోను పంచుకున్నారు. పచ్చని ప్రకృతి మధ్యలో రామ్ చరణ్, ఉపాసన తమ గారాల పట్టిని ప్రేమగా ఎత్తుకుని ఉన్న ఈ చిత్రం అభిమానులను ఆకట్టుకుంటోంది. నీలి రంగు దుస్తుల్లో చిరునవ్వులు చిందిస్తున్న చిన్నారి అందరి చూపును కట్టిపడేస్తోంది. బుగ్గల నిండా నవ్వు, కళ్లలో అమాయకత్వం, ముఖంలో మెరిసే ఆనందం ఫొటోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తల్లిదండ్రుల ఒడిలో హాయిగా కూర్చుని నవ్వుతున్న మెగా వారసురాలు ఆ కుటుంబ చిత్రానికి మరింత అందాన్ని తీసుకొచ్చింది. కొందరు ఆమె కళ్లు తాత మెగాస్టార్ చిరంజీవి కళ్లలా ఉన్నాయని కామెంట్ చేస్తున్నారు.ఈ పోస్ట్ బయటకు వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో శుభాకాంక్షల వెల్లువ మొదలైంది. మెగా అభిమానులతో పాటు సినీ ప్రముఖులు క్లీంకారకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మూడేళ్లుగా అభిమానులు ఎదురుచూస్తున్న ఆమె ఫేస్ రివీల్ కావడంతో ఈ ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

## సమంత గర్భవతా..! సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియో


**'మా ఇంటి బంగారం' సక్సెస్ వేడుకలో పాల్గొన్న సమంత**

**వైరల్ అయిన వీడియోతో ప్రెగ్నెన్సీపై ఊహాగానాలు**

**ఫిట్‌గా ఉన్న టీషర్ట్‌లో బేబీ బంప్ కనిపించిందంటూ నెటిజన్ల చర్చ**

ప్రముఖ కథానాయిక సమంత గర్భవతి అంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్ర విజయోత్సవ వేడుకలకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ వీడియోలలో సమంతకు బేబీ బంప్ కనిపిస్తోందంటూ నెటిజన్ల మధ్య పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.జూన్ 19న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో సమంత తన భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి పాల్గొన్నారు. వైట్ టీషర్ట్ ధరించిన సమంత, చిత్ర బృందంతో కలిసి కేక్ కట్ చేస్తున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ వీడియోలలో ఆమె గర్భవతిలా కనిపిస్తున్నారంటూ పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దీంతో అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.గతేడాది సమంత, రాజ్ నిడిమోరుల వివాహం అత్యంత సన్నిహితుల సమక్షంలో నిరాడంబరంగా జరిగింది. కాగా, బీవీ నందిని రెడ్డి దర్శకత్వం వహించిన 'మా ఇంటి బంగారం' చిత్రం తొలిరోజే ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 13 కోట్లు వసూళ్లను రాబట్టి, సమంత కెరీర్‌కు మంచి కంబ్యాక్ ఇచ్చింది.






## 'మా ఇంటి బంగారం'కు మంచి ఓపెనింగ్స్.. మహిళా ప్రేక్షకులకు సమంత థ్యాంక్స్

**'మా ఇంటి బంగారం'కు తొలిరోజు భారీ వసూళ్లు**

**ప్రపంచవ్యాప్తంగా రూ. 13.15 కోట్లు గ్రాస్ సాధించిన సినిమా**

**సినిమా విజయంలో మహిళలదే కీలక పాత్రన్న సమంత**

**ఈ చిత్రంలోని స్వర్ణ పాత్ర నా నిజ జీవితానికి దగ్గరగా ఉంటుందని వెల్లడి**

సమంత ప్రధాన పాత్రలో నటించి, స్వయంగా నిర్మించిన చిత్రం 'మా ఇంటి బంగారం'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. విడుదలైన తొలిరోజే ప్రపంచవ్యాప్తంగా రూ. 13.15 కోట్ల గ్రాస్ వసూలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ భారీ విజయం పట్ల సమంత ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సినిమా ఓపెనింగ్స్‌కు మహిళా ప్రేక్షకులు భారీగా తరలిరావడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు.ఈ విజయంపై ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఒక నోట్ రాశారు. "మొదటి రోజు ఒక సినిమాకు ఇంత మంచి ఓపెనింగ్ రావడం చాలా ఆనందంగా ఉంది. యువత నుంచి పెద్దల వరకు అందరూ సినిమాను ఆశీర్వదించడానికి రావడం గొప్ప అనుభూతినిచ్చింది" అని ఆమె పేర్కొన్నారు."థియేటర్లకు ఓపెనింగ్స్‌ను మగ ప్రేక్షకులే తెస్తారని చాలాకాలంగా వింటున్నాం. కానీ, ఈ సినిమాకు మహిళలు భారీగా తరలిరావడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. సినిమా ప్రేక్షకులు కూడా ఎదుగుతున్నారని అర్థమవుతోంది. మా చిన్న ప్రొడక్షన్ హౌస్ విజయం సాధించింది" అంటూ తన సంతోషాన్ని పంచుకున్నారు.ఇటీవలే ఓ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. 'మా ఇంటి బంగారం'లోని స్వర్ణ పాత్ర తన నిజ జీవితానికి చాలా దగ్గరగా ఉంటుందని సమంత తెలిపారు. తాను ఇప్పటివరకు చేసిన తెలుగు పాత్రలన్నింటిలో ఇదే తనకు అత్యంత ఇష్టమైనదని చెప్పారు. చిత్రంలోని యాక్షన్ సన్నివేశాల గురించి మాట్లాడుతూ.. "సినిమాలో స్లో మోషన్ షాట్లు, బిల్డప్ షాట్లు ఉండవు. నిజమైన పంచ్‌లు ఉంటాయి. నాకు కూడా దెబ్బలు తగిలాయి, రక్తం వచ్చింది. అన్ని యాక్షన్ సీన్లను నేనే స్వయంగా చేశాను. అందుకే అవి అంత సహజంగా కనిపిస్తున్నాయి" అని సమంత వెల్లడించారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM